SREE CHAITANYA
EDUCATIONAL INSTITUTIONS

# SREE CHAITANYA COLLEGE OF ENGINEERING

Approved by AICTE, Affiliated to JNTUH

TAKSHASILA EDUCATIONAL SOCIETY
Estd.1997

# CAREER DEVELOPMENT CENTER

## PRESS COVERAGE FOR
## VERTEX CUSTOMER MANAGEMENT INDIA PRIVATE LIMITED (06-02-2016)

### ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 26 మంది ఎంపిక



**తిమ్మాపూర్:** మండలంలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో కెరియర్ డెవలప్‌మెంట్ సెంటర్(సీడీసీ) ఆధ్వర్యంలో వర్టెక్స్ కస్టమర్ మేనేజ్‌మెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నిర్వహించిన రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో 26 విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల సెక్రటరీ ముద్దసాని రమేశ్‌రెడ్డి తెలిపారు. డ్రైవ్‌లో శ్రీ చైతన్య ఇం జినీరింగ్ కళాశాలలకు చెందిన ఫైనలియర్ విద్యార్థులు 200 మంది పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ.1.50లక్షల వేతనం ఉంటుం దని తెలిపారు. ప్రిన్సిపాళ్లు చలం, ప్రసాదరాజు, సీడీసీ ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు, సీడీసీ కో ఆర్డినేటర్లు రమేశ్, చారి, అశోక్, సాయికృష్ణ, రవిచైతన్య, కుమారస్వామి, సదానందం పాల్గొన్నారు.

సాక్షి కరీంనగర్
Mon, 08 February 2016
epaper.sakshi.com/c/8496590

PRESS COVERAGE ON SAKSHI ON 08-02-2016

# శ్రీచైతన్యలో ప్లేస్‌మెంట్ డ్రైవ్



డ్రైవ్‌లో ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

**నవతెలంగాణ-తిమ్మాపూర్**

మండలంలోని ఎల్ఎండీ కాలనీలోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో కెరియర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో వర్టెక్స్ కస్టమర్ మేనేజ్‌మెంట్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఇందులో 26మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల కార్యదర్శి ముద్దసాని రమేష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డ్రైవ్‌లో బీటెక్, ఎంటెక్, ఎంసిఎ, ఎంబీఎ, బీఫాం విద్యార్థులు సుమారు 200 మంది పాల్గొన్నారని తెలిపారు. ఈ డ్రైవ్‌లో శ్రీచైతన్య కళాశాలకు చెందిన విద్యార్థులు 26 మంది ఎంపికకావడం అభినందనీయన్నారు. ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి జీతం రూ. లక్షా 50 వేలు ఉంటుందని అన్నారు. ప్రతి విద్యార్థి కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్‌పై పట్టుసాధిస్తేనే అనుకున్న ఉద్యోగాన్ని సాధించవచ్చని తెలిపారు. ఈ డ్రైవ్‌లో ప్రిన్సిపాల్స్ డాక్టర్ చలం, డాక్టర్ ప్రసాద్‌రాజ్, ఇన్‌ఛార్జి డాక్టర్ జి. వెంకటేశ్వర్లు, సీడీసి కో-ఆర్డినేటర్లు జి. రమేష్ చారి, అశోక్, సాయికృష్ణ, రవి చైతన్య, కుమారస్వామిపాల్గొన్నారు.

**PRESS COVERAGE ON NAVA TELANGANA ON 08-02-2016**

# ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 26 మంది ఎంపిక



ఎంపికయిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం, కంపెనీ ప్రతినిధులు

**తిమ్మాపూర్ నమస్తే తెలంగాణ:** మండలంలోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో కెరీర్ డెవలప్ మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో 'వర్టెక్స్ కస్టమర్ మేనేజ్‌మెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్' నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 26 మంది ఎంపికైనట్లు కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ ముద్దసాని రమేశ్‌రెడ్డి తెలిపారు. మొత్తం 200 మంది పాల్గొనగా, గ్రూప్ డిస్కషన్, ముఖాముఖి రౌండ్స్ అనంతరం వీరిని ఉద్యోగాలకు ఎంపిక చేశారని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్స్ డాక్టర్ చలం, డాక్టర్ ప్రసాద్‌రాజు, సీడీసీ ఇన్‌చార్జి జీ వెంకటేశ్వర్లు, సీడీసీ కో-ఆర్డినేటర్స్ జీ రమేశ్, చారి, జీ అశోక్, డీ సాయికృష్ణ, రవి, కుమారస్వామి, సదానందం, అధ్యాపకులు పాల్గొన్నారు.

**PRESS COVERAGE ON NAMASTE TELANAGANA ON 08-02-2016**

# ప్లేస్‌మెంట్‌డ్రైవ్‌లో 26మంది ఎంపిక

**తిమ్మాపూర్ :** మండల కేంద్రంలోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాల కెరియర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో వర్టెక్స్ కస్టమర్ మేనేజ్ మెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపనీ వారు నిర్వహించిన ప్లేస్ మెంట్‌డ్రైవ్‌లో 26 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. డ్రైవ్‌లో శ్రీచైతన్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, శ్రీచైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్‌లో బీటెక్, ఎంటెక్, ఎంసీఏ, ఎంబీఏ, బీఫార్మసీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. కంపనీ ప్రతి నిధులు నిర్వహించిన పరీక్షల్లో వీరు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్స్ డాక్టర్ చలం, డాక్టర్ ప్రసాదరాజు తెలిపారు.

ప్రతి విద్యార్థి కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్‌స్కిల్స్‌పై పట్టుసాధిస్తే తగిన ఉద్యోగాలు లభిస్తాయని కళాశాల సెక్రటరీ ముద్దసాని రమేష్ రెడ్డి అన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు రూ.1లక్ష50వేల వార్షిక వేతనం ఉంటుందని సీడీసీ ఇన్‌చార్జి డాక్టర్ వెంకటేశ్వర్లు తెలి పారు. సీడీసీ కో-ఆర్డినేటర్స్ జి.రమేష్, చారి, జి.అశోక్, జి.సాయిక్రిష్ణ, రవిచైతన్య, కుమారస్వామి, సదానందం పాల్గొన్నార



శ్రీచైతన్యలో జరిగిన ప్లేస్‌మెంట్‌డ్రైవ్‌లో ఎంపికైన విద్యార్థులు

PRESS COVERAGE ON ANDHRA JYOTHI ON 08-02-2016